మీ ఆత్మీయులలో... స్నేహితులలో...
సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి
శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక
శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా
అందించండి!
విజయభాను
# 9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 28-02-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 145 పేజీలు : 8 వెల : 1 రూపాయి



# అన్ని రంగాల్లో అగ్రగామిగా విశాఖ

**కార్పొరేషన్ ఎన్నికల్లో వైకాపా కు ఓటు వేస్తే నేరుగా జగన్ కు ఓటు వేసినట్లే**

**జీవీఎంసీ ఎన్నికల ప్రచారానికి ఉత్తరంలో శ్రీకారం చుట్టిన విజయసాయిరెడ్డి**

**వైభవ వెంకటేశ్వరుని ఆశీస్సులతో మరింత ముందుకు ...**

విశాఖపట్నం : విశాఖపట్నం నగరమంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అమితమైన అభిమానమని, ఈ నగరాన్ని అన్ని రంగాల్లో అగ్రగముగా నిలపాలన్నదే ముఖ్యమంత్రి ద్యేయమని వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి , రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి అన్నారు. ఈ మేరకు రానున్న ఎన్నికల్లో విశాఖపట్నం కార్పొరేషన్ పరిధిలో 98 వార్డులు గెలిపించి జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని అన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థి కి ఓటు వేస్తే నేరుగా జగన్మోహన్ రెడ్డికి ఓటు వేసునట్లేనని అన్నారు. ఈ మేరకు నేడు జివిఎంసి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఉత్తర నియోజకవర్గ పరిధిలోని కప్పరాడ లో ఎన్జీ జి ఓ





మురళీనగర్ వైభవ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారయాత్రను ప్రారంభించిన ఎంపీ (రాజ్యసభ సభ్యుడు) విజయసాయిరెడ్డి, మంత్రి ముత్తంశెట్టి, ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు, రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు, మిలీనియం శ్రీధర్‌రెడ్డి మరియు వైకాపా ముఖ్యనేతలు

కొలనిలో గల వైభవ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం ప్రచారానికి సంబంధించిన సీడీ ని విడుదల చేసారు. అనంతరం 53, 54, 55 ,42 వార్డు లలో స్థానిక కార్పొరేట్ అభ్యర్థులు , ఉత్తర నియోజక వర్గ నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు పలు సమస్యలను విజయసాయి రెడ్డి దృష్టికి తీసుకు వచ్చారు. కనీస మౌలిక సదుపాయాల అయిన రోడ్లు, డ్రైనేజీలు, మరుగుదొడ్లు, సమాజిజ

తరువాయి 2లో..

## విశాఖ తూర్పులో విజయసాయిరెడ్డి ఎన్నికల పర్యటన వివరాలు

విశాఖ తూర్పు నియోజక వర్గం వార్డుల వారిగా జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి, రాజ్య సభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమం

- తే 28.12.2021 రిన విశాఖ తూర్పు నియోజక వర్గం లో..
- ఉదయం 10 గం.లకి
09 వార్డు జోడుగుళ్ల పాలెం నుండి ప్రారంభం
- ఉదయం 10:45 గం.లకి
18 వార్డు ప్రధమ హాస్పటిల్ నుండి ..
- ఉదయం 11:30 గం.లకి
17 వార్డు పెదవాల్తైర్ నుండి ..
- ఉదయం 12 గం.లకి
20 వార్డు పెదవాల్తైర్ (రాజశేకర్ రెడ్డి గారి విగ్రహం) నుండి ..
- సాయంత్రం 05 గం.లకి
21 వార్డు మెంటల్ హాస్పిటల్ నుండి ప్రారంభం
- సాయంత్రం 05:15 గం.లకి
22 వార్డు నూతన రేసపువని పాలెం నుండి ...
- సాయంత్రం 06 గం.లకి
28 వార్డు జి.వి.ఎం.సి (దుర్గ గణపతి టెంపుల్) నుండి ...

పైన తెలిపిన వార్డు లో ప్రచారం చేసి, ఆ వార్డుల్లో జరుగు ప్రచారం సభలో విజయసాయి రెడ్డి బహిరంగ సభలో పాల్గొంటారు.

## ఒంగోలులో ఉపాధ్యాయ శిక్షణ వర్సిటీ

తిరుపతి: ప్రకాశం జిల్లా ఒంగోలులో ఉపాధ్యాయ శిక్షణ వర్సిటీని ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకున్నట్లు ఏపీ విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్ తెలిపారు. తిరుపతి ఐఐటీ ప్రాంగణంలో ఏపీ ఉన్నత విద్యామండలి నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆన్‌లైన్ తరగతులకు కావాల్సిన సాంకేతికత అభివృద్ధిపై అధికారులతో చర్చించారు. వందశాతం విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించేందుకు వీలుగా సాంకేతికత అభివృద్ధి

తరువాయి 2లో..




## అప్పన్న ఆలయ నూతన ఈఓ గా ఎం.వి.సూర్యకళ నియామకం

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ నూతన ఈఓ గా ఎం.వి.సూర్యకళను నియమిస్తూ సిఎస్ అదిత్యనాధ్ శనివారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో సుమారు21 మంది డిప్యూటీ కలెక్టను బదిలీచేస్తూ ఉత్తర్వులు లో భాగంగా ఈఓ గా సూర్యకళ సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నారు.



## రూ. 2937. 82 కోట్లతో టీటీడీ బడ్జెట్ కు ఆమోదం



తిరుమల (టీటీడీ): తిరుమల తిరుపతి దేవస్థానం 2021 - 22 బడ్జెట్ ను రూ. 2937.82 కోట్లతో ఆమోదించి నట్లు టీటీడీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. ముందస్తు రిజర్వేషన్ తో కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఏప్రిల్ 14వ తేదీ నుంచి భక్తులను శ్రీవారి ఆర్జిత సేవలకు అనుమతిం చాలని నిర్ణయించి నట్లు ఆయన వెల్లడించారు. టీటీడీ ఉద్యోగులందరికీ కోవిడ్ వ్యాక్సిన్ వేయించాలని నిర్ణయించామన్నారు. తిరుమల అన్నమయ్య భవనంలో శనివారం టీటీడీ పాలకమండలి సమావేశం జరిగింది. అనంతరం మీడియా సమావేశంలో ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఆ వివరాలు తెలిపారు. - 2021 - 22 ఆర్థిక సంవత్సరానికి గాను

వార్త 2లో




## జివిఎంసి ఎన్నికలు సాఫీగా సాగేందుకు అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలి

### - జివిఎంసి కమిషనర్ నాగలక్ష్మి



విశాఖపట్నం : మహా విశాఖ నగరపాలక సంస్థ మార్చి 10వ తేదీన జరగబోయే వార్డు మెంబర్ ఎన్నికల నిర్వహణ సజావుగా సాగేందుకు అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలని జివిఎంసి కమిషనర్ నాగలక్ష్మి .ఎస్. కోరారు . శనివారము, జివిఎంసి సమావేశ మందిరంలో అన్ని రాజకీయ పక్షాలతో సమావేశము నిర్వహించి జివిఎంసికి జరగబోతున్న ఎన్నికల నిర్వహణ అంశాలపై రాజకీయ పక్షాల ప్రతినిధులకు క్షుణ్ణంగా వివరించారు. ఓటర్ల జాబితా మొదలుకొని పోలింగ్ నిర్వహణ వరకు సాగే వివిధ ప్రక్రియలు, పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, రిటర్నింగ్ అధికారుల వివరాలు, జోనల్ స్థాయి ప్రవర్తనా నియమావళి పరిశీలన నిమిత్తం ఏర్పాటుచేసిన వివిధ బృందాల ఏర్పాటు, ఎన్నికల సిబ్బంది నియామకం మరియు శిక్షణ కార్యక్రమాలు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు ఏర్పాట్లు మొదలగు వాటి గురించి సవివరంగా తెలిపారు. ప్రస్తుతం ఎన్నికలలో సుమారు 17.23లక్షల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని కావున, ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా 1712 పోలింగు స్టేషన్లలో అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా, అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని జాగ్రత్తగా పుస్తకంలో నమోదు చేయాలని సూచించారు.

సమస్యాత్మకంగా, అత్యంత సమస్యాత్మకం గల పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, మరియు వీడియోగ్రఫీ నిర్వహిస్తామని మైక్రో లెవల్ అబ్జర్వర్లను ఏర్పాటుచేస్తామని తెలిపారు. "పెయిడ్ న్యూస్" లపై తగు జాగ్రత్త వహించాలని రాజకీయ పక్షాలకు సూచించారు. ఎన్నికల రోజు నాడు ఓటర్లు ఎక్కువ సంఖ్యలో హాజరై ఓటు హక్కును వినియోగించుకొనేలా రాజకీయపక్షాలు చర్యలు తీసుకోవాలని కోరుతూ, జివిఎంసి తరపున కూడా ఓటర్లలో ఓటు హక్కు వినియోగంపై చైతన్యం కల్పిస్తామన్నారు. ఎన్నికల నిర్వహణపై ఏమైనా ఫిర్యాదులు చేయదలసినచో, రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపిన టెలిఫోన్ నెంబర్ల ద్వారా ఫిర్యాదులు చేయాలన్నారు. వాటిని పరిశీలించి తగు చర్యలు చేపడతామని కమిషనర్ తెలిపారు. తదుపరి, పలు రాజకీయ పక్షాలు చేసిన ప్రశ్నలకు సవివరంగా జవాబు ఇస్తూ ఎన్నికల నిర్వహణ సజావుగా సాగేందుకు సహకరించాలని రాజకీయపక్షపు

తరువాయి 2లో..

# వైకాపాలోకి భారీగా చేరికలు



గాజువాక: రాష్ట్ర యాత కార్పొరేషన్ డైరెక్టర్, న్యాయవాది అండీ బోయిన లక్ష్మీ ఆధ్వర్యంలో పలువురు వైకాపా కండువా వేసుకున్నారు. అగనంపూడి పినమడక, డొంకాడ గ్రామంలో యాత, శెట్టి బలిజ కులస్తులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

ఈ కార్య క్రమంలో అండి బోయిన లక్ష్మీ మాట్లాడుతూ తన మీద ఉన్న అభిమానంతో పార్టీ యొక్క అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పెట్టిన పథకాలు ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై 200 మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అండి బోయిన అప్పారావు, కడవల ఈశ్వరరావు, కడవల నాయుడు అండీ బోయిన అప్పారావు అండి బోయిన రామారావు, కడవల పైడ్రాజు, కడవల భోగి రాజు, కడవల నర్సింగరావు, అండి బోయిన వెంకటరమణ, కడవల జయలక్ష్మి, దుర్గ, కడవల అరుణ, అండి బోయిన మంగమ్మ హైమా, శెట్టి లక్ష్మి కదిరి నూకమ్మ పోలవరపు బుజ్జి, గుడ్డు గురుమూర్తి, కోరంగి రాజు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏయూ సైకోమెట్రిక్ ఎక్స్‌పోకు విశేష స్పందన

**రెండోరోజు ఉచితంగా వందలాదిమందికి పరీక్షలు**

విశాఖపట్నం : ఆంధ్ర యూనివర్సిటీ సైకాలజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సైకోమెట్రిక్ ఎక్సపోకు విశేష స్పందన లభిస్తోంది. ఈ మేరకు శనివారం వందలాదిమంది నర్సింగ్..జీవీఎంసీ ఇతర విభాగాలకు చెందిన విద్యార్థులకు.. కార్మికులు కు ఉచితంగా ఆరు రకాల పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఐఆర్ఎస్ అధికారి రవిచంద్ర..సైకాలజీ విభాగా ధిపతి డాక్టర్ ఎంవిఆర్ రాజులు పాల్గొని, సైకోమెట్రిక్ పరీక్షల విశేషాలను.. ఉపయోగంలు తెలియజేశారు.

ఒత్తిడి.. మానసిక సమస్యల బారి నుంచి ఈ పరీక్షల ద్వారా కాపాడుకోవచ్చని వారు వివరించారు. ప్రతీ రోజు, ఆరు రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందన్నారు,. కరోనా సమయంలో ఫ్రంట్ లైన్ వారియర్స్ గా వైద్యులు.. నర్సులు.. పోలీసులు.. జర్నలిస్టులు అందించిన సేవలు విశేష మన్నారు. ఈ కార్యక్రమానికి జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్య క్షుడు విద్యార్థి గంట్ల శ్రీనుబాబు సమన్వయకర్తగా వ్యవహరించగా.. అధ్యాపకులు డాక్టర్ సునీత సుభాషిణి.. దామోదర్ నాయుడు, సీనియర్స్ జూనియర్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 2937. 82 కోట్లతో టీటీడీ బడ్జెట్ కు ఆమోదం

- ఏప్రిల్ 14 నుంచి శ్రీవారి ఆర్జిత సేవలకు భక్తులకు అనుమతి
- గోవును జాతీయ ప్రాణి గా గుర్తించాలని తీర్మానం
- టీటీడీ ఉద్యోగులందరికీ కోవిడ్ వ్యాక్సిన్
- టీటీడీ పాలకమండలి ఛైర్మన్ వై. వి.సుబ్బారెడ్డి



టీటీడీ బడ్జెట్ రూ. 2937. 82 కోట్లు గా ఆమోదించడమైనది. - గుడికో గోమాత కార్యక్రమానికి దేశ వ్యాప్తంగా వస్తున్న స్పందన వల్ల గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని తీర్మానించాము. - ముందస్తుగా బుకింగ్ చేసుకున్న భక్తులను ఏప్రిల్ 14వ తేదీ నుంచి శ్రీవారి ఆర్జిత సేవలకు అనుమతిస్తాం - ఆర్జిత సేవల్లో పాల్గొనే భక్తులు కోవిడ్ 19 నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. సేవకు వచ్చే మూడు రోజుల ముందు కోవిడ్ పరీక్ష చేయించుకుని సర్టిఫికెట్ సమర్పించాలి. - తిరుమల శ్రీవారి ఆలయం తరహాలో తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో తులాభారం ప్రవేశ పెట్టేందుకు ఆమోదం - టీటీడీ పరిధిలోకి ఇతర ఆలయాలను తీసుకోవడానికి విధి విధానాలను నిర్ణయించడం జరిగింది. ఇలాంటి ఆలయాలకు శ్రీవాణీ ట్రస్ట్ నుండి ఆర్థిక సహాయం చేయడం జరుగుతుంది.- టీటీడీ కళ్యాణ మండపాలు నిర్మాణం, లీజుకు ఇవ్వడం, నిర్వహణకు సంబంధించి ఏక రూప మార్గదర్శకాలు రూపొందించాలని నిర్ణయం. ఉన్న కళ్యాణమండపాలు సక్రమంగా నిర్వహించి నష్టాలు తగ్గించుకోవాలని నిర్ణయం - టీటీడీ ఆధ్వర్యంలోని ఆరు వేద పాఠశాలల పేరును ఇకపై శ్రీ వేంకటేశ్వర వేద విజ్ఞాన పీఠం గా మార్చేందుకు ఆమోదం

- బర్డ్ ఆసుపత్రిలోని పాత ఓపిడి భవనం, మొదటి అంతస్తులో శ్రీ వేంకటేశ్వర పీడియాట్రిక్ ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి సివిల్, ఎలక్రిటికల్, ఏసీ తదితర అభివృద్ధి పనులకు రూ 9 కోట్ల.మంజూరుకు ఆమోదం. అదేవిధంగా కొత్త ఓపిడి భవనంలో మూడవ అంతస్తు విస్తరణ పనులకు రూ.3.75 కోట్లతో టెండర్ల ఆమోదం

- టీటీడీ ప్రసాదాలు, అన్న ప్రసాదాల తయారీకి ఉపయోగించే నెయ్యి ట్యాంకుల సామర్థ్యాన్ని ప్రస్తుతం ఉన్న 82.4 మెట్రిక్ టన్నుల నుండి 180. 4 మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి పెంచేందుకు ఆమోదం. తద్వారా నెయ్యి నిల్వలను ఆరు రోజుల నుంచి 14 రోజులకు పెంచుకోవచ్చు - తిరుమలలోని అన్ని వసతి, విశ్రాంతి గృహాలు, సత్రాల వద్ద విద్యుత్ వినియోగానికి సంబంధించి జవాబుదారీ తనం పెంచేందుకు ఏపి ఎస్‌పిడిసిఎల్ ద్వారా విద్యుత్ మీటర్ల ఏర్పాటుకు ఆమోదం. తిరుమలలో క్రమంగా 50 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి నిర్ణయం. - తిరుమలలో పనిచేస్తున్న టీటీడీ ఉద్యోగులందరికీ డాక్టర్ల సూచనలు పాటిస్తూ కోవిడ్ వ్యాక్సిన్ వేయించేందుకు తీర్మానం.- త్వరలో ముంబై, జమ్మూలో శ్రీవారి ఆలయాల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించడానికి నిర్ణయం.-. శ్రీవారి మెట్టు మార్గంలో నడచి వచ్చే భక్తులకు అన్న ప్రసాదం అందించాలని నిర్ణయం- అయోధ్యలో రామమందిర నిర్మాణ ట్రస్ట్ టీటీడీకి భూమి కేటాయిస్తే శ్రీవారి ఆలయం లేదా భజన మందిరం లేదా యాత్రికుల వసతి సముదాయం లో వారు ఏది కోరితే అది నిర్మించాలని నిర్ణయం. మీడియా సమావేశంలో టీటీడీ ఈవో డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, పాలకమండలి సభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, శివకుమార్, గోవింద హరి, డిపి అనంత, శ్రీ రాములు, డాక్టర్ వాణి మోహన్ పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియలో

# ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమైంది

**పెద్దాపురం ఆర్డీఓ మరియు మున్సిపల్ ప్రత్యేక అధికారి ఎస్.మల్లిబాబు**



పెద్దాపురం : మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమైందని పెద్దాపురం ఆర్డిఓ మరియు మున్సిపల్ ప్రత్యేక అధికారి ఎస్. మల్లిబాబు పేర్కొన్నారు. శనివారం పెద్దాపురం సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనం సమావేశ మందిరంలో పెద్దాపురం పురపాలక సంఘం పోలింగ్ సిబ్బంది, పిఓలు మరియు ఏపీవోల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్. మల్లి బాబు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ, బ్యాలెట్ బాక్సలు, బ్యాలెట్ పత్రాలు పై అవగాహన పెంచుకోవలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియలో పిఓలు, ఏపీవోలు తగిన జాగ్రత్తలు తీసుకోవడంపై అవగాహన పెంచుకోవాలని, ఓటర్ తమ ఓటు హక్కు వినియోగించుకొనేటప్పుడు, ఓటర్లుకు సందేహాలను వెంటనే పరిస్కరించాలని తెలిపారు. పెద్దాపురం పురపాలక సంఘ%శీ% అర్బన్ లో 29 వార్డులకు 40563 ఓటర్లు ఉన్నారన్నారు. మొత్తం 29 వార్డులకు 58 మంది పిఓలు,58 మంది ఏపీవోలు మరియు20 శాతం ఇతర శాఖల అధికారులు ఉన్నా రన్నారు. ఎన్నికల విధులలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకుండా, అప్రమత్తంతో విధులు నిర్వహించాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్ సురేంద్ర మాట్లాడుతూ పిఓలు, ఏపీవోలు, ఇతర సిబ్బంది మునిం ి పాలిటీ ఎన్నికల పోలింగ్ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు ఈ శిక్షణా తరగతులు ద్వారా ఎటువంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ ఎస్.నాగేశ్వరరావు, మున్సిపల్ ఆర్.ఐ.నాగేశ్వర రావు, శిక్షణ ఇచ్చు అధికారులు, వి.వెంకటరమణ, కె.ఎల్. నరాయనమ్మ, పి. వీరబాబు, ఎం.వి.సోమ యాజులు, కె.విజయలక్ష్మి,ఎం.సువర్ణ పద్మావతి, సిబ్బంది పాల్గొన్నారు.



మొదటి పేజీ తరువాయి

# అన్ని రంగాల్లో అగ్రగామిగా విశాఖ



భవనాలు, కల్యాణ మండపాలు నిర్మించాలని కోరారు. దీనిపై స్పందించిన



ఎంపీ విజయసాయి రెడ్డి త్వరలోనే అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. సమస్యలకు తక్షణ పరిష్కారం చూపుతున్న తీరుకు ఆకర్షితులైన నగర ప్రజలు ఎన్నికల ప్రచారానికి వచ్చిన విజయసాయి రెడ్డి మరియు పార్టీ శ్రేణులను బ్రహ్మరథం పట్టారు. గజ మాలలతో అడుగడుగునా స్వాగతం పలికారు. ఎన్నికల అనంతరం విజయోత్సవ ర్యాలీలో పాల్గొనడానికి తిరిగి వస్తానని అన్నారు. కార్యక్రమంలో మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్, ఎంపీ ఎంవివి సత్యనారాయణ, పార్టీ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కేకే రాజు , వార్డు అభ్యర్థులు పాల్గొన్నారు.

- జీ.వి.ఎం.సి ఎన్నికల్లో వైఎస్ఆర్ సిపి 43వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థిని పెద్దిశెట్టి ఉషశ్రీ తరుపున ఎంపి విజయసాయిరెడ్డి ప్రచారం...

- ఏ.పి ప్రజల సంక్షేమం కోసం వార్డు వాలంటీర్లు పని చేస్తున్నరు.వాలంటీర్లు వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని

విజయసాయిరెడ్డి తెలియజేశారు.

- ఈ ప్రభుత్వం విద్యా వైద్య,మౌలిక సదుపాయాలు కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తుంది..అందుకోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుంది..

- ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా తీర్చిదిద్దడం కోసం ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారు.

- ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ విద్యాకు ప్రధాన్యం ఇవ్వడం వల్ల భవిష్యత్తులో ఇతర రాష్ట్రాల విద్యార్థులతోనే కాదు ప్రపంచ స్థాయిలో పోటి పడబోతున్నారు.

- ఈ ప్రభుత్వం ఎర్పాటు చెయ్యనున్న 26 జిల్లాలలో అన్ని మౌలిక సాదుపాయలతో కూడిన సుపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను ఎర్పాటు చేస్తాం..

అలాగే ప్రతి జిల్లాలోనూ వైద్య కళాశాలను కూడ ఎర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకొబోతుంది.

- ముఖ్యమంత్రి జగన్ ఈ రాష్ట్రంలో ఇళ్ల లేని వారు ఉండకూడదు అన్న ఉద్దేశంతో 32 లక్షల ఇళ్లను ఈ ప్రభుత్వం మంజూరు చేసింది..

- విశాఖ అభివృద్ధికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది..అన్ని విధాలుగా విశాఖ నగరాన్ని సంక్షేమంలో ముందుకు తీసుకెళ్తాం.

- విశాఖ నగరం నుండి భోగ పురం ఎయిర్ పోర్టు వరకు అరు లైన్లు రోడ్లు రాబోతున్నాయి..

**43 వార్డుకు విజయసాయిరెడ్డి హామీలు..**

ఇక 43 వార్డులో అధికారులతో చర్చించి నీటి కోరత తీర్చేందుకు గాను ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ ఎర్పాటుకు ప్రయత్నం చేస్తాం.

అంగన్ వాడీ కేంద్రం ఎర్పాటు చేస్తాం.

కరెంటు స్థంబాలను పునరుద్ధరణ కృషి చేస్తాం.

వెంకటేశ్వర కాలనీలో కమ్యూనిటీ హాల్ ఎర్పాటు చేస్తాం..

విజయసాయిరెడ్డి తో పాటు ప్రచారంలో పాల్గన్న మంత్రి అవంతి,ఎమ్మెల్యేలు గుడివాడ అమర్ నాథ్, అదీప్ రాజ్ లు

- 26 వ వార్డు లో 200 ఏళ్ల చరిత్ర కలిగిన ఈద్ గా (ముస్లిం ప్రార్ధన మందిరం ఆధునికీకరణ కోసం ప్రగతి భారత్ ఫౌండేషన్ ద్వారా 10 లక్షలు ఇస్తానని హామీ. ప్రభుత్వం తరపున అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ.

- ఎన్నికల కోడ్ కారణంగా కార్పొరేషన్ ఎన్నికల అనంతరం ఈద్ గా ఆధునికీకరణ కోసం నిధులు ఇస్తామని అన్నారు

- 25 వ వార్డు పరిధిలోని పలువురు తెలుగుదేశం మరియు కాంగ్రెస్ నాయకులు వైకాపా కార్పొరేట్ అభ్యర్థి సారిపల్లి గోవింద్ ఆధ్వర్యంలో వైకాపా పార్తిలో చేరారు. 25 వ వార్డు లోని పాడుబడిన కాలనీ ఇల్లు మరమ్మతులు చేపడతామని అసంతృప్తి గా మిగిలి పోయిన 10 ఇల్లు నిర్మాణం కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కనీస మౌలిక సదుపాయాలైన రోడ్లు, కాలువలు నిర్మిస్తామని అన్నారు.

# ఒంగోలులో ఉపాధ్యాయ శిక్షణ వర్సిటీ

చేయాలని అధికారులను ఆదేశించారు. 8వ తరగతి నుంచి కంప్యూటర్ కోడింగ్‌పై తరగతులు నిర్వహిస్తామన్నారు. ఈ ఏడాది 2.20 లక్షల మంది డిగ్రీ విద్యార్థులకు ఆన్‌లైన్‌లో ప్రవేశాలు కల్పించినట్లు చెప్పారు. వచ్చే ఏడాది నుంచి ఇంటర్‌లోనూ ఆన్‌లైన్ ప్రవేశాలు కల్పిస్తామని మంత్రి వెల్లడించారు.

## జివిఎంసి ఎన్నికలు సాఫీగా సాగేందుకు అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలి

ప్రతినిధులకు కమిషనర్ కోరారు.

ఈ సమావేశంలో జివిఎంసి అదనపు కమిషనర్లు ఆషాజ్యోతి, పి.వి.రమణి, డా. వి. సన్యాసిరావు, ఎన్నికల విభాగాపు ప్రధాన ఇంచార్జ్ అప్పలనాయుడు, పలు రాజకీయ పక్షాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



*జీవీఎంసీ ఎన్నికల లో బాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 51 వార్డు వైస్సార్సీపీ కార్పొరేటర్ అభ్యర్థి రెయ్యి వెంకటరమణ విజయానికి అందరు కృషి చేయలని రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు అన్నారు .ఈ కార్య క్రమంలో జిల్లా లీగల్ సెల్ ప్రతినిధి కరణం కృష్ణ ఇతర నాయకులు పాల్గొన్నారు .*

# 50 వ వార్డును మోడల్ వార్డ్ గా తీర్చిదిద్దుతాను

- 50 వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి వావిలపల్లి ప్రసాద్





మాధవధార : గ్రేటర్ విశాఖ 50 వ వార్డును మోడల్ వార్డ్ గా తీర్చిదిద్దుతానని 50 వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి వావిలపల్లి ప్రసాద్ తెలియజేశారు. శనివారం ఉదయం మాన్యం, సీతారామ్ తోట, అశోక నగర్ లోని విస్తృత ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి కర పత్రాలను పంపిణీ చేసి మార్చి 10 న జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి అఖండ విజయాన్ని చేకూర్చాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరినీ అభ్యర్థించారు. అనంతరం మాట్లాడుతూ ఉత్తర నియోజక వర్గంలోని పర్యాటక ప్రాంతంలో ఉన్న 50 వార్డు మోడల్ వార్డ్ గా తీర్చి దిద్దుతాను, అదే విధంగా రైతు బజార్ ను శాశ్వత రైతు బజార్ ఏర్పాటు చేస్తానని, మాధవధారను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతానని, మాధవధార హై స్కూల్ ను జూనియర్ కళాశాల స్థాయికి పెంచుతానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు అబ్జర్వర్ భగవతి విజయ్ కుమార్, సీనియర్ నాయకులు అనుపు సన్యాసినాయుడు, పైడి కృష్ణారావు, సనపల శ్రీకాంత్, సనపల సందీప్, వావిలపల్లి మురళి, సనపల ధనుంజయ్, సనపల లక్ష్మణ స్వామి, సనపల ధనుంజయ స్వామి, సీపాన ఉమా మహేశ్వరరావు, నారాయణ రావు, భగతి రామకృష్ణ, భగతి వెంకటరమణ, పైడి అన్నారావు, మహిళా నాయకురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 86 వ వార్డ్ జనసేన బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కాదా శ్రీనుని గెలిపించుకుంటాం



గాజువాక : 86 వ వార్డ్ జనసేన, బీజేపీ ఉమ్మడి జీవీఎంసీ కార్పొరేటర్ అభ్యర్థి కాదా శ్రీను ఎన్నికల ప్రచారం శాతవాహన నగర్ లో శనివారం ఉధృతముగా జన ప్రవాహం తో జరిగింది. ఓటర్లలో మంచి స్పందన తో పాటు, కాదా శ్రీనుని తప్పక గెలిపించుకుంటాం అని నినాదాలు చేశారు. ఈ ప్రాంత ప్రజలు గత పాలకుల అవినీతి, అక్రమాలతో విసిగి వేసారి ఉన్నారని జనసేనపార్టీ అధ్యక్షుడు పవన్కళ్యాణ్, ప్రధాని మోడీ మంచి అభ్యర్థిని పోటీలో నిలిపి మాకు సదావకాశం కల్పించారని, ఎట్టి పరిస్థితులలోను కాద శ్రీనుని కార్పొరేటర్ గా గెలిపించు కుంటా మని అంటున్నారని అభ్యర్థి కాదా శ్రీను తెలిపారు. ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగానని ఈ ప్రాంత సమస్యలపై పూర్తిగా అవగాహన ఉన్న నాకు ఒక్క అవకాశం ఇవ్వమని వేడుకుంటున్నామని కాదా శ్రీను తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయ కులు బొండా యల్లాజీ రావు, వెన్నా శ్రీరామూర్తి, కృష్ణం రాజు, వెంకటరావు, నున్న శ్రీను, కృష్ణ, అడపా వెంకటేశ్వర రావు,బొమ్మిశెట్టి భాస్కరరావు, వీరమహిళలు లాయర్ కళావతి, కాద సంతోషి, అధిక సంఖ్యలో బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 80 వార్డులో నీలిమాకు ప్రజలు బ్రహ్మరధం



అనకాపల్లి : పట్టనంలో 80 వార్డులో వైఎస్ ఆర్కాంగ్రెస్పార్టీ కార్పోరేట్ అభ్యర్ది కొణతాల నీలిమా భాస్కర్, దాడి జయవీర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో వీరికి అడగు గడుగునా ప్రజలు ఘన స్వాగతం పలికి బ్రహ్మరధం పట్టారు. ఈసందర్బంగా ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేసారు. ఈసందర్బంగా జయవీర్ మాట్లాడుతూ ప్రజలకు జగన్న ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పధకాలు గుండెల్లో నిలిచిపోయాయని అన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి నీలిమాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు కాండ్రేగుల శ్రీరామ్, కొణతాల మురళీకృష్ణ, మళ్ల రాజా, బొడ్డేడ శంకరరావు,కాండ్రేగుల కృష్ణ అప్పారావు,కె.ఎమ్. నాయుడు, కాండ్రేగుల శ్రీరామ్,కాండ్రేగుల సుబ్రహ్మణ్యం,పాలిమేర సత్తిబాబు,కోరుబిల్లి ఆరుద్ర, కోరుబిల్లి పరి,కర్రి అప్పాజీ,కర్రి కుసుమ,మళ్ల శ్రీను,కాండ్రేగుల వెంకట్, వాసుపల్లి తాతీలు, చదరం పరమేశ్వరరావు,విల్లూరి రామక్రిష్ణ,విల్లూరి శేఖర్, విల్లూరి సంతోష్, కొణతాల చందు,కాండ్రేగుల వెంకటి, సూరిశెట్టి రాజు, మర్రా జాన్ బాబు,పెంటకోట సునీల్ మరియు మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జివియంసి భీమిలి జోన్ 2వార్డు లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని
# గాడు చిన్ని కుమారి లక్ష్మి ఇంటింటి ప్రచారం

భీమునిపట్నం : జీవీఎంసీ. భీమిలి జోన్ 2వార్డు లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గాడు చిన్ని కుమారి లక్ష్మి, గాడు అప్పలనాయుడు ఆధ్వర్యంలో సత్యనారాయణ పేట,సంతపేట, ఆదర్శనగర్ లలో ఇంటింటి ప్రచార కార్యక్రమం. నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో...

2వ వార్డ్ అధ్యక్షులు బడిగంటి నీలకంఠం, చోడిపిల్లి సాయి జయశంకర్, జగన్నాధ గణేష్ రెడ్డి, ఊళ్ళ దుర్గారావు, తెలుగు మహిళ రిక్క సత్యవతి, గాడు.ఆనంద్, సీనియర్ నాయకులు, మహిళలు, యువకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు. సత్య నారాయణ పేట,సంతపేట, ఆదర్శనగర్ లలో ఇంటింటి ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో 2వ వార్డ్ అధ్యక్షులు బడిగంటి నీలకంఠం, చోడిపిల్లి సాయి జయశంకర్,పిట్ట వెంకట్రావు జగన్నాధ గణేష్ రెడ్డి, జోగ సన్యాసి రావు, ఊళ్ళ దుర్గారావు, తెలుగు మహిళ రిక్క సత్యవతి, వానపల్లి సత్య,రిక్క లక్ష్మణ్,కోలా అప్పారావు, సారిపల్లి శ్రీను, చేట్ల గురుమూర్తి రెడ్డి,చేట్ల రమణ, బడిగంటిమహేష్,, ఎచ్చెర్ల చిట్టిబాబు, నూలు బంగారు రాజు,నమ్మిశ్రీరామ్, మోటూరి కనకరత్నం, మరియు సీనియర్ నాయకులు, పాల్గొన్నారు.

# జానీ ఆధ్వర్యంలో వైసీపీలో చేరిన మాజీ మున్సిపల్ ఛైర్మన్



అనకాపల్లి : పట్టణంలో 82వ వార్డు జీవీఎంసీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్.వి. కృష్ణ, వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. కార్పోరేటర్ అభ్యర్ది మందపాటి సునీతకు మద్దతుగా పార్టీలో చేరుతున్నట్లు ఈసందర్బంగా కృష్ణ తెలియజేసారు. పట్టణ పార్టీ అద్యక్షుడు మందపాటి జానకిరామరాజు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నర్సింగరావుపేట చైతన్య వీధి, దుర్గా లాడ్జీ వీదులలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్బంగా కార్పోరేటర్ అభ్యర్ది సునితకు మహిళలు యువకులు, స్వాగతం పలికి ఎన్నికల ప్రచారంళో పాల్గొన్నారు. వారికి అనుగుణంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈసందర్బగా జానకిరామరాజు మాట్లాడుతూ పేద ప్రజలకే జగన్ ప్రభుత్వం పనిచేస్తుంనద్నారు. వార్డు అభివృద్ది చెందాలంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు.

ఈ కార్యక్రమంలో...

చవితిని కాంతం, పలకా సత్యనారాయణ, పలకా రాము, కుండల రామకృష్ణ, జోకర్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు నమ్మకాన్ని ఒమ్మిచేయను

- ఆదరించి నన్ను గెలిపించిన ప్రజలకు ఋణపడి ఉంటా - తిక్కవానిపాలెం మొదటి సర్పంచ్ మసేను





పరవాడ : పరవాడ మండలము తిక్కవానిపాలెం మొట్టమొదటి సర్పంచ్ చెపలుమసేను తమ ప్రత్యర్ది తిక్కాడ అప్పన్న పై అత్యదిక మెజార్టితో గెలిపొందారు. నాపై నమ్మకముతో అత్యదిక మెజార్టితో గెలిపించిన తిక్కవానిపాలెం ప్రజలు అందరికు ఋణపడీ ఉంటాను అని తిక్కవానిపాలెం తాజా సర్పంచ్ చేపలు మసేను తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని ప్రజలు అందరికీ కుల, మత, వర్గ, లింగ విచక్షణ లేకుండా అందరికీ అందేలా కృషి చేస్తాను అని అన్నారు. తిక్కవానిపాలెం పంచాయితీ అభివృద్దికి అహర్నిసులు కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ను అమ్మాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని కోరుతూ వినతిపత్రం సమర్పణ



విశాఖపట్నం : విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు పేరుతో పోరాడి సాధించుకున్న మన విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను అమ్మేందుకు కేంద్ర కాబినెట్ నిర్ణయించిన విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఇప్పటికే స్టీల్ ప్లాంట్ లోని అఖిల పక్ష కరిమిక సంఘాలు, కాంట్రాక్టు కార్మిక సంఘాలు, ఏసీ ఎస్టీ మరియు ఓబిసి అసోసియేషన్స్ కలిపి విశాఖ ఉక్కు పరి రక్షణ పోరాట కమిటి గ ఏర్పడడం జరిగింది. రాజకీయాలకు అతీతంగా పోరాట కమిటీ ఆధ్వర్యములో ఈ ఉద్యమమం జరుగుతున్నది. మా పోరాటానికి మద్దతుగా మీ పార్టీ కూడా అనేక రకాల ఆందోళనలు చేపడుతున్నందుకు ధన్యవాదాలు తెలియ జేస్తున్నాము. మన రాష్టంలోని ప్రజానీకం ఇప్పటికే పోరాటాలు చేస్తున్నది. అయినప్పటికి కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకో కుండా మరింత దూకుడుగా ముందుకెళుతున్నది. విశాఖ స్టీల్ అమ్మకానికి సంబంధించిన వివరాలను తయారు చేసేందుకు మినిస్టీరియల్ గ్రూప్ ను కూడా ఏర్పాటు చేయించారు. ఈ నేపద్యములో పోరాటాన్ని మరింత ఉదృతం చేసే కృషిలో భాగంగా ఫిబ్రవరి 26 న రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన రాస్తా రోకో కు మద్దతిచి పాల్గొన్నందుకు ధన్యవాదాలు తెలియ చేస్తున్నాము. అదే విధంగా తేదీ 5-3-2021 న విశాఖ నగర బందు నిర్వహించాలని పోరాట కమిటీ నిర్ణయించింది. కావున పోరాట మేరకు జరగనున్న బంద్ కు మీ తరపున, మీ పార్టీ తరపున సహాయ సహకారాలు కోరుతున్నాము.

ప్రత్యక్షంగా పాల్గొని మా పోరాటానికి మద్దతు తెలియజేయాలని విశాఖ ఉక్కు పరి రక్షణ పోరాట కమిటి కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఆదినారాయణ, చైర్మన్ మంత్రి రాజశేఖర్, చైర్మన్ సి హెచ్ నరసింగరావు, కో కన్వినర్ కె ఎస్ యెన్ రావు, కో కన్వినర్ గంధం వెంకటరావు కన్వినర్ జె. అయోధ్యరాము పోరాట సభ్యులు వరసల శ్రీనివాస రావు, బొడ్డు పైడి రాజు, వై మస్తానప్ప, కొమ్మినేని శ్రీనివాస రావు , రమణ రావు, సి ఎఫ్టీయూఐ పాల్గొన్నారు.

# వైసీపీ యువజన ప్రధాన కార్యదర్శిగా సుందరపు శ్రీనువాసురావు



పరవాడ : జివిఎమ్ సి 79వ వార్డులో గల సుందరపు శ్రీనువాసు రావుకు వైసిపి యువజన ప్రదానకార్యదర్శిగా అదిష్టానము నియమించారు. శ్రీనువాసురావుకు ఈపదవి రావడముపట్ల అనందము వ్యక్తము చేసారు. వార్డు అభివృద్దికి కృషిచేస్తానుఅని ఈపదవి కల్పించనందుకు స్దానిక శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# 81వ వార్డులో కృష్ణకుమారికి మద్ధతుగా పీలా ప్రచారం



అనకాపల్లి : 81వ వార్డ్ తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిని మళ్ళ కృష్ణ కుమారికి మద్దతుగా మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ ప్రచారం నిర్వహించారు. ముందుగా పీలా వారి గౌరీపరమేశ్వరుల గుడి వద్ద నుండి అమ్మవారిని దర్శించుకుని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీలా మాట్లాడుతూ ప్రజలు అందరూ తెలుగుదేశం పార్టీని గెలిపించడానికి కోసం సిద్ధంగా ఉన్నారు అని, గత తెలుగుదేశం పార్టీ అభివృద్ధిని చూసి ప్రజలు అందరు ఆశీర్వదిస్తారని ఇప్పుడు ప్రభుత్వ వ్యతిరేక పాలన నడుస్తోందని, మళ్ళ సురేంద్ర కు తెలుగు దేశం పార్టీలోనే కాకుండా , అన్ని వర్గాల ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది అని మళ్ళ సురేంద్ర సతీమణి కృష్ణ కుమారిని గెలిపిస్తే వార్డ్‌ను అద్భుతంగా అభివృద్ధి చేస్తారని తెలియజేశారు.

ఈ కార్య క్రమంలో 80 వార్డ్ ఇంఛార్జి బిఎంస్ఎంకే జోగినాయుడు, బుద్ధ శివ, భీమర శెట్టి శివ, భీమర శెట్టి శ్రీనివాస రావు, కాండ్రేగుల జగన్నాథరావు, పీలా రామ రావు, మళ్ళ కృష్ణ, మళ్ళ శ్రీ రాములు, కొణతాల కారుబాబు, కొణతాల బాల, పీలా శ్రీను, పాలిమేర నాయుడు, మళ్ళ గణేష్, దాడి టీవీ అప్పా రావు, దొడ్డి జగదీశ్, కొణతాల తులసి, బుద్ధ సత్యనారాయణ, వేగి కృష్ణ చదరం శివ, పెంటకోట శివ రామ్, మళ్ళ రోషన్, తదితరులు పాల్గొన్నారు.

# 7 వ వార్డులో జనసేన ప్రచార హెూరు



మధురవాడ : జనసేన,బీజేపీ ఉమ్మడి అభ్యర్థి నాగోతి అమరావతి నాయుడు జోన్ 1పరిధి 7వ వార్డు కళానగర్ లో శుక్రవారం స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గడప గడపకి జనసేన సిద్ధాంతాలు తెలియజేస్తూ రానున్న స్థానిక జీవీఎంసీ ఎన్నికల్లో గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం నాగోతి అమరావతి నాయుడు మాట్లాడుతూ చాలా కాలంగా మధురవాడ ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, రాబోయే స్థానిక ఎన్నికల్లో గ్లాస్ గుర్తుకు ఓటు గెలిపిస్తే సమస్యలన్నీ పరిష్కారం దిశగా అడుగులు వేస్తానని,ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే పార్టీ జనసేన పార్టీ అని ఆమె అన్నారు. పాలకుడిని ఎన్నుకునే అవకాశం ఐదేళ్లకోసారే వస్తుందని, ఎవరూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటేయాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ 7వ వార్డ్ నాయకులు పిళ్ళా శ్రీనివాస్,జగ్గుపిల్లి నాని, నాగోతి నర్సినాయుడు, పిళ్ళా కాంతారావు, బిజేపి నాయకులు దుర్గసి రాము,టి. ప్రదిప్, ప్రసాద్ గారు మరియు కళానగర్ గ్రామ ప్రజలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రి.క.నెం.239/2020/సి.స/తే/12-03-2020

తహసిల్దార్ వారి కార్యాలయం, గోపాలపట్నం.

## పత్రికా ప్రకటన

విశాఖపట్నం నగర కాపురస్తులు చీకటి మనోహర నాయుడు తండ్రి ధనుంజయనాయుడు, ఇంటి నెం.21-147/8, ప్లాట్ నెం.టి.1, సాయి సంపత్ రెసిడెన్స్, బుచ్చిరాజుపాలెం గ్రామం, గోపాలపట్నం మండలం. ఈ క్రింది పట్టికలో తెలిపిన స్థలమునకు 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' (NOC) మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | సర్వేనెం. | విస్తీర్ణము |
|---|---|---|
| ఇంటి నెం.21-147/8, ప్లాట్ నెం.టి.1, సాయి సంపత్ రెసిడెన్స్ బుచ్చిరాజుపాలెం గ్రామం | 66-1ఎ2 పార్ట్ | 27 చ.గజాలు |

పైన తెలిపిన భూమికి "నిరభ్యంతర ధృవీకరణ పత్రము" (NOC) మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ జాయింట్ కలెక్టర్ మరియు కాంపిటెంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్, కలెక్టర్ కార్యాలయం, విశాఖపట్నం వారికి మరియు శ్రీతహశీల్దార్, గోపాలపట్నం వారికి లిఖితపూర్వకముగా తెలియ జేయవలసినదిగా కోరడమైనది.

తహసిల్దార్
గోపాలపట్నం మండలం
విశాఖపట్నం.

టైలర్స్ డే శుభాకాంక్షలు
కస్టమర్ దేవుళ్ళు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులకు
టైలర్స్‌డే
సందర్భంగా శుభాకాంక్షలు
Sunny Tailors
Dondaparthi, Akkayyapalem Road, VSP- 16
Gents Tailors
K. SATYANARAYANA
90520 78876

# ఇంటింటి కొళాయి పనులు పరిశీలించిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు



పరవాడ : జల జీవన్ మిషన్ మిషన్ నిధుల నుండి మంజూరైన ఇంటింటి కొళాయిల యొక్క పనుల పురోగతి పరిశీలించుటకు విజయవాడ నుండి ఆర్డబ్ల్యూఎస్ చీఫ్ ఇంజనీర్ సంజీవ రావు పాతగొర్లివారిపాలెం మరియు మర్సివానిపాలెం గ్రామములో పర్యటించారు. మరియు గ్రామ ప్రజలతో ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ఈ పథకములో ప్రజల యొక్క భాగ స్వామ్యం గురించి వివరించి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ పర్యటనలో ఎస్ఇ రవి కుమార్, ఇఇ రామారావు, డిఇఇ పల్లంరాజు, పరవాడ ఎఇ షణ్ముఖ, గొర్లివానిపాలెం గ్రామ సర్పంచ్ గొర్లి గోపి, కలపాక గ్రామ సర్పంచ్ బొండా కనకారావు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అస్టిటంట్స్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



జివియంసి 90 వ వార్డులో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్న వైసీపీ అభ్యర్థి చుక్క ప్రసాద్ రెడ్డి

## జనసేన - బిజేపి ఉమ్మడి 2వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థిని గనివాడ పార్వతి ప్రచారం

భీమునిపట్నం : జీవీఎంసీ 2వ వార్డ్ బిజేపి - జనసేన ఉమ్మడి కార్పొరేటర్ అభ్యర్దిని గనివాడ పార్వతి ఇంటి ఇంటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆలోచనలతో ఇస్తున్న మేనిఫెస్టోలోని ప్రతీ హామిను మీ అందరి సహాయ సహకారంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అండతో నెరవేరుస్తానని అన్నారు. జల శక్తి మిషన్ పథకం ద్వారా ప్రతీ ఇంటికి త్రాగు నీరు , ముఖ్యం గా మామిడి పాలెం లో వాటర్ టాంక్, వేసవి కాలం లో నీటి ఎద్దడి తగ్గించడానికి ప్రతీ ప్రాంతానికి సమ్మర్ వాటర్ ట్యాంక్ లు, వార్డ్ లో ప్రతీ ప్రాంతంలో రోడ్ల విస్తరణ డ్రైనేజీలు నిర్మాణం ముఖ్యంగా చిల్లపేట,జీరుపేట, వలందపేట, యెడదాసిరి పేట లలో రోడ్లు ,కాలువలు నిర్మాణం కు కృషి చేస్తానని అన్నారు.



జీవీఎంసీ 97 వ వార్డు సీపీఎం పార్టీ కార్యాలయాన్ని సుజాతనగర్ లో ప్రారంభించిన పార్టీ సీనియర్ నాయకులు అజయ్ శర్మ

## గుత్తులపుట్టు సంత స్థలాల ఆక్రమణాలు తొలగించిన పాడేరు రెవెన్యూ అధికారులు



పాడేరు : పాడేరు మండలం గుత్తులపుట్టు వారపు సంతకు కేటాయించిన స్థలాలపై చేపట్టిన అక్రమ నిర్మాణాలు తొలగింపు కార్య క్రమాన్ని చేపట్టారు. సొంత స్థలాలు అక్రమంగా గురించి ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ మూడు రోజుల కిందట పరిశీలించి పాడేరు తాసిల్దార్ వారికి ఫిర్యాదు చేయడం జరిగింది. జేసీ ఫిర్యాదుకు స్పందించిన తాసిల్దార్ ఈరోజు రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) తమ సిబ్బందితో కలిసి సంత స్థలాలపై చేపట్టిన అక్రమ నిర్మాణా లను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే ఆదివాసి ఇతరులు చట్ట నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుకు ఇరువైపులా చేపడుతున్న నిర్మాణాలను కూడా ఆర్ఐ మరియు జెఏ.సి బృందం పరిశీలించడం జరిగింది. రోడ్డుకు ఇరువైపులా దుకాణదారులు ఆధారంగా వేసిన చెట్లను కూడా తొలగించాలని యజమానులకు ఆర్ఐ వెంకట రమణ హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెఏసి జిల్లా కోకన్వీనర్ లో జవ్వాది సూర్యనారాయణ, బూడిదే సుమన్,కూడా రాధాకృష్ణ, కిరసని కిషోర్, చిన్నయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## వార్డు కార్పొరేటర్ గా తనకు అవకాశమిస్తే వార్డు రూపురేఖలు మార్చివేస్తాను

### జివియంసి 32వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి కందుల నాగరాజు

విశాఖపట్నం : వార్డు కార్పొరేటర్ గా తనకు అవకాశమిస్తే వార్డు రూపురేఖలు మార్చివేస్తానని జీవీఎంసీ 32 వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి కందుల నాగరాజు అన్నారు.శనివారం వార్డులో ప్రచారం నిర్వహించిన నాగరాజు ఎప్పటిలాగానే ప్రజల క్షేమసమాచారాలు తెలుసుకుంటూ తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తూ ముందుకు సాగారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డు ప్రజల సంక్షేమానికి నిరంతరం పాటుపడనన్నారు.వార్డు ప్రజలే తనకు ఆప్తులని, తనను కుటుంబ సభ్యుడి కంటే ఎక్కువగా ఆదరిస్తున్నవార్డు ప్రజలసంక్షేమమే తనకు ముఖ్యమన్నారు.వార్డు అభివృద్ధికోసమే పోటీ చేస్తున్నానని పదవులమీద కాంక్షతో కాదన్నారు. అధికార పదవి ఉంటె వార్డును మరింతగా అబివృద్ధి చేయవచ్చనే తపనతో పోటీచేస్తున్నానన్నారు.నాగరాజు వెంట ఎస్కే సలీమ్,నీలబాబు,రమేష్,శ్రీను(లారా), అశోక్, వరలక్ష్మి, చిన్నమ్ములు, నారాయణమ్మ, విజయ, ఉమా, హేమలత, జానకి, రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 6 లో వేడి పుట్టిస్తున్న గ్లాస్




మధురవాడ : స్థానికులకే ఓట్ వెయ్యండి అభివృద్ధికి పట్టం కట్టండి అనే నినాదంతో జనసేన పార్టీ నేతలు 6వ వార్డ్ లో తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. శనివారం పీఎంపాలెం చివరి బస్ స్టాప్ సమీపంలో గల సాయి బాబా ఆలయం ప్రాంతంలో జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి పోతిన అనురాధ గడప గడపకి జనసేన సిద్ధాంతాలు తెలియజేస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు స్థానిక సమస్యలపై పూర్తిగా అవగాహన ఉందని కాలువలు రోడ్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తనను గెలిపిస్తే సమస్యలన్నీ పరిష్కారం చేసే దిశగా ప్రయత్నం చేస్తాను అని ప్రజలకు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో....

ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇంచార్జ్ డా. సందీప్ పంచకర్ల, బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రమోద్ చక్రవర్తి, బి.వి.కృష్ణయ్య, సంతోష్ నాయుడు, అన్నదేవర సురేంద్ర ,నాగోతి ప్రకాష్, అప్పలరాజు మాస్టర్, వాంద్రసి శ్రీను, సుబ్రమణ్యం ప్రసాద్,అనిల్ సింగ్,బేవర రాజు తదితరులు పాల్గొన్నారు.

# 69వ వార్డులో సీపీఎం ప్రచారం



గాజువాక: జివిఎంసి, 69వ వార్డు సిపిఎం, బలపరిచిన జీవీఎంసీ కార్పొరేటర్ అభ్యర్థి జి. సుబ్బారావు అలియన్స్ (సిపిఎం సుబ్బారావు ) రోజురోజుకు వార్డు ప్రజలకు దగ్గరవుతూ ప్రజాదరణ పొందుతున్నరు. శనివారం ఇంటింటా ప్రతి ఒక్కరు దగ్గరకు వెళ్లి నమస్కరిస్తూ సీపీఎం పార్టీ తరపున సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి మన వార్డు సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్ పవర్ ఇస్తే మీ యొక్క నాడి జివిఎంసిలో వినిపిస్తానని ప్రజలకు తెలియజేశారు.

వార్డు అభివృద్ధికి కృషి చేస్తాను సుందరంగా తీర్చిదిద్దుతానని ప్రచారం నిర్వహించారు. ఈ రోజు కార్యక్రమంలో లోకేష్, సుబ్బన్న, గాంధీ, మనీ, మహాలక్ష్మి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# దోమతెరలు పంపిణీ



గొలుగొండ : గొలుగొండ మండలం పుత్తడిగైరంపేట పంచాయతీ శివారు గ్రామం పల్లపు నాగేంద్రపాలెం గ్రామంలో సర్పంచ్ పత్తి రమణ చేతుల మీదుగా దోమ తెరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి రెండు దోమతెరలు పంపిణీ చేయడం జరుగుతుందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు కిల్లాడ రామలక్ష్మి పాల్గొన్నారు.

# 81 వ వార్డు అభ్యర్థి సౌజన్యను గెలిపించండి ఎంపీ సత్యవతి



అనకాపల్లి : 81 వ వార్డులో పోటీ చేస్తున్న వైసీపీ అభ్యర్థి పీలా సౌజన్యకు మద్దతుగా అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పాత 17 వ వార్డులో గడప గడపకు వెళ్లి సౌజన్యను గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అధికారంలో ఉన్న, వైసీపీ ప్రభుత్వం బలపరచిన అభ్యర్థులను గెలిపిస్తే వార్డు అభివృద్ధి జరుగుతుందన్నారు. మౌళిక వసతులు సమస్యల పరిష్కారం కోసం తనవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గౌరీ సంఘం రోడ్డు, పార్క్ జంక్షన్, తదితర ప్రాంతాలలో సౌజన్యకు మద్దతుగా ప్రచారం చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఇన్‌చార్జ్ రాంభాబు, కార్యకర్తలు నాయకులు, మహిళలు పెద్ద సఖ్యలో పాల్గొన్నారు.

# 38వ వార్డులో గడప గడపకు తెలుగుదేశం కార్యక్రమం



విశాఖపట్నం : ముప్పె ఎనిమిదివ వార్డులో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుల గోడి నర్సింహా చారి, కార్పొరేట్ అభ్యర్థి గోడి విజయ లక్ష్మి గడపగడపకు తెలుగుదేశం కార్యక్రమం సీతారామ స్వామి కోవెల యాసిన్బాబా గుడి కంచర వీధి పాదయాత్ర చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు అత్యధికంగా పాల్గొని సైకిల్ గుర్తుపై ఓటు వేసి తెలుగుదేశాన్ని గెలిపించాలని ప్రతి ఒక్కరినీ కోరారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM
I.A.996/2019 in O.S.394/2019

Between
Bevara Gana Prasada Rao ...Petitioner/Plaintiff
and
Tirukoti Rajya Lakshmi and two others ...Respondents/Defendants

To
1. Tirukoti Rajya Lakshmi W/o.Tirukoti (late) Prasad, aged 43 years, Hindu D.No: 8-39/19/2, Block-1, Sriramnagar, Gopalapatnam. Visakhapatnam - 530 027.
2.Tirukoti Rakesh, S/o.Tirukoti (late) Prasad, aged 24 years, Hindu, rest-do
3.Tirukoti Rajesh, S/o Tirukoti (late) Prasad, aged 21 years, Hindu, rest-do

NOTICE

Please take notice that the above Petition was filed by the Petitioner against you. The above Honourable Court ordered notice for your appearance on 18-3-2021 at 10.30 a.m. before the said Court and if you failed to appear, the matter will be heard and decided in your absence.

CH.VENKATESWARA RAO,
CH.V.S.N.MURTHY &
CH.SAI JAISHANKAR
Advocates,
Plot No:D-19, Chunduru Street,
VUDA Layout, Kapuluppada-531163
Bheemunipatnam Mandal Visakhapatnam District
Cell: 9849331663,
9885182515 & 9866271545.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM
O.S.394/2019

Between
Bevara Gana Prasada Rao ...Plaintiff
and
Tirukoti Rajya Lakshmi and two others ...Defendants

To
1. Tirukoti Rajya Lakshmi W/o.Tirukoti (late) Prasad, aged 43 years, Hindu D.No: 8-39/19/2, Block-1, Sriramnagar, Gopalapatnam. Visakhapatnam - 530 027.
2.Tirukoti Rakesh, S/o.Tirukoti (late) Prasad, aged 24 years, Hindu, rest-do
3.Tirukoti Rajesh, S/o Tirukoti (late) Prasad, aged 21 years, Hindu, rest-do

NOTICE

Please take notice that the above suit/ matter/ case was filed by the Plaintiff against you. The above Honourable Court ordered notice for your appearance on 18-3-2021 at 10.30 a.m. before the said Court and if you failed to appear, the matter will be heard and decided in your absence.

CH.VENKATESWARA RAO,
CH.V.S.N.MURTHY &
CH.SAI JAISHANKAR
Advocates,
Plot No:D-19, Chunduru Street,
VUDA Layout, Kapuluppada-531163
Bheemunipatnam Mandal Visakhapatnam District
Cell: 9849331663,
9885182515 & 9866271545.

టైలర్స్ డే శుభాకాంక్షలు

JUKI,
JACK BROTHER, USHA
SINGER, SHIELA
HAWKINS, FUTURA
ANDHRA MACHINES AGENCIES
PRAKASARAOPETA DABAGARDENS
VISAKHAPATNAM
Ph No : 9848812365, 0891-2745899

# వాలీబాల్ విజేత తూటిపాల

మాకవరపాలెం : మండలంలోని తూటిపాలలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌లో తూటిపాల జట్టు ప్రధమ స్థానం సాధించింది. అడవిరాజులబాబు పండుగ సందర్భంగా నియోజకవర్గ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. 20 టీంలు పాల్గన్నాయి.

రసవత్తరంగా సాగిన ఈ పోటీల్లో తూటిపాల టీం ప్రధమ, కొత్తపాలెం ద్వితీయ, పాములవాక తృతీయ స్థానాలు సాధించుకున్నాయి. వీరికి సర్పంచ్ గవిరెడ్డి ప్రసాదరావు గురువారం రాత్రి ప్రధమ బహుమతిగా రూ.5వేలు, ద్వితీయ రూ.3వేలు, తృతీయ బహుమతిగా రూ.2వేల నగదు అందజేశారు.

# వార్డు లో ఉన్న ప్రతీ సమస్యని పరిష్కరిస్తా

## 2వ కార్పొరేటర్ అభ్యర్థిని శిల్లా సరళారాణి



భీమునిపట్నం : జీవిఎంసి 2వ వార్డు సంగివలస లో వార్డు అధ్యక్షులు పీతల వెంకటప్ప రావు, యువజన నాయకులు నమ్మి లక్ష్మణ రావు ,నమ్మి అప్పల నాయుడు ,ఆధ్వర్యంలో 2వ. వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థిని శిల్లా సరళా రాణి కరుణాకర్ రెడ్డి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సరళా రాణి మాట్లాడుతూ సంగివలస లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర మంత్రి అవంతి శ్రీనివాస్ చొరవతో శ్రీకారం చుట్టారు అని తెలియజేశారు, వార్డు లో ఉన్న ప్రతీ సమస్యని పరిష్కరిస్తానని , రానున్న స్థానిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ తో గెలిపించి వార్డు అభివృద్ధి కి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిల్ల భాస్కర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి జీరు. వెంకట్ రెడ్డి, చిప్పాడ వెంకటేష్, దేవి, స్థానిక నాయకులు, యువకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# చైతన్య మహిళా జూనియర్ కళాశాల సిల్వర్‌జూబ్లీ పుస్తకం ఆవిష్కరణ



గాజువాక : నియోజకవర్గంలో మొట్టమొదటి చైతన్య మహిళా జూనియర్ కళాశాల నెలకొల్పి 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సంస్థ అదినేత కే.శకుంతల ఆద్వర్యంలో సిల్వర్ జూబ్లీ పుస్తకాన్ని ఆవిష్కరించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీజేపి గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ముఖ్య అతిదిగా పాల్గొని సిల్వర్ జూబ్లి సావినార్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కే.ఎన్.ఆర్ మాట్లాడుతూ నైపుణ్యం గల అధ్యాపకులతో గత 25 సం.లు గా లాభాపేక్ష లేకుండా, బడుగు బలహీన వర్గాల వారికి అందుబాటులో ఉండే విదంగా తక్కువ ఫీజులు తీసుకుంటూ, మంచి ప్రమాణాలతో నాణ్యమైన విధ్యనందిస్తూ మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న యాజమాన్యానికి, లెక్చలర్స్ కి అభినందనలు చెప్పారు. విద్యార్థినులకు విధ్యతో పాటు ఆత్మ రక్షణకు దోహదపడే కిక్ బాక్సింగ్, కరాటే వంటి క్రీడలలో కూడా రాణించాలని, బాగా చదువుకొని గురువులకు, తల్లితండ్రులుకు కాలేజికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ప్రతి సం. కాలేజి మొదటి ర్యాంకు వచ్చిన విద్యార్ది కి యాజమాన్యం నుండి ఒక బంగారు పతకం కూడా ఇస్తున్నామని ప్రెసిడెంట్ శకుంతలా గారు చెప్పారు. సామాజిక సేవాతత్పరులు బీజేపి గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి. నరసింగరావు మా కార్యక్రమానికి ముఖ్య అతిగా వచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఆయనకు సాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మానవ హక్కుల సంఘం కార్యదర్శి శ్యాం ప్రసాద్,కరస్పాండెంట్ జె.ఎస్.ఆర్.ఎన వర్మ,ప్రిన్సిపాల్ బి.రాధా,ఎస్ ఎస్ ఎస్ అషోసియేట్స్ అదినేత కే.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కిరాణా షాపులకు జాతీయ కంపెనీల సరుకులు

## ఏపిఎం గోవిందరావు




సరుకులను అందజేస్తున్న దృశ్యం

గొలుగొండ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భాగస్వామ్య కంపిణీలు అయిన పిఅండ్‌జి, ఐటిసి, రిలయన్స్ వలన జాతీయ కంపెణీల ద్వారా నేరుగా కంపెణీ రేట్లకు సరుకులను అందించడం జరుగుతుందని ఏపిఎం టి.గోవిందరావు తెలిపారు. శనివారం హెచ్ యూఎల్ కంపిణీ ద్వారా మండలంలో 72 మందికి సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీని ద్వారా గ్రామాలలో కిరాణా మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులకు ఆదాయం పెరగడమే కాకుండా జాతీయ కంపెనీలతో సత్సంబంధాలు మెరుగుపడతాయన్నారు. డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ వారి ఆదేశాల మేరకు మండలంలో వైయస్సార్ చేయూత పథకం కింద 72 మంది లబ్దిదారులును గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.18750లతో పాటు అదనంగా బ్యాంక్‌ల ద్వారా ఒక్కరికి రూ.56250, మొత్తం రూ.40లక్షలు బ్యాంక్ లింకేజీలు, స్త్రీనిధి ఉన్నతి ద్వారా మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిసి తల్లిబాబు, విఒఎలు గణేష్, నూర్జహాన్, సోంబాబు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటు కరణ ఆపిన తరువాతే విశాఖ రాజదాని గురించి మాట్లాడాలి : టీడీపీ నాయకులు



భీమునిపట్నం : అధికారంలో ఉన్నామని అహంకారం తో ప్రతిపక్ష నాయకులను భయ బ్రాంతు లకు గురి చేస్తున్నారని ఒకటవ వార్డ్ టిడిపి కార్పొరేటర్ అభ్యర్థిని పిట్టా శ్రీదేవి సురేష్ అన్నారు.శనివారం ఒకటవ వార్డ్ కార్యాలయం లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పిట్టా శ్రీదేవి మాట్లాడుతూ మంత్రి హెూదాలో ఉన్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు రాజవీదిలో సభ నిర్వహించడం చూస్తుంటే ఆ వార్డ్ లో టిడిపి బలం చూసి బయపడు తున్నా రని అన్నారు. మంత్రి సభకు ఓటర్ లు రాక పోతే సంక్షేమ పథకాలను ఆ పెస్తామని అర్పిలతో వాలంటీర్ ల తో బెదిరింపులకు గురి చేస్తున్నారని అన్నారు ఒకటవ వార్డ్ లో టిడిపి గెలవడం కాయమని తాను గెలిస్తే స్థానిక సమస్య లైన రైతు బజార్, మంచి నీటి శుద్ధి కేంద్రం, ఆర్ టి సి కాంప్లెక్స్ ,చిల్ల పేట చెరువు అబివృద్ధి కార్యక్రమాలను చేపెడతానని తెలియ జేశారు. వార్డు అధ్యక్షుడు తమ్మిన సూరిబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం లో పేద ప్రజల కోసం అన్నా క్యాం టిన్ ,చంద్రన్న భీమా ,తదితర పథకాల ను రద్దు చేసి ప్రజలను ఏ విధంగా ఓట్ల ను అడుగు తారని అన్నారు. ఓటర్ల ను భయపెట్టే రాజకీయాలు మాను కోవాలని అన్నారు.అలాగే విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటు కరణ ఆపిన తరువాతే విశాఖ రాజదాని గురించి మాట్లాడాలని అన్నారు.

ప్రధాన కార్యదర్శి రవ్వ వెంకటరావు మాట్లాడుతూ అభివృద్ధి ఏ ప్రభుత్వ ములో జరిగిందో ప్రజలకు తెలుసునని ఓటర్ లని బెదిరిస్తే ఓట్స్ వేస్తారని అనుకోవడం అపోహ అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చిలకా నర్సింగ రావు సీనియర్ నాయకులు చంద్రమౌళి సరగడ నర్సింగ్ రావు గరే జగన్నాథం కోశాధికారి తిరుపతి, ప్రచార కమిటీ అధ్యక్షుడు రాజేష్ కార్యవర్గ సభ్యులు సాయి యూత్ అధ్యక్షుడు సదానందం సెక్రెటరీ వెంకటేష్ కార్యవర్గ సభ్యులు భోగాపురం గోవింద కార్యకర్తలు మహిళా నాయకులు పాల్గొన్నారు.

## చోడవరంలో ఘనంగా కేశవస్వామి వారి

# తిరు కల్యాణ మహోత్సవాలు



హెూమ పూజ అనంతరం పూర్ణాహుతి నిర్వహిస్తున్న అర్చకులు



కేశవ స్వామివారి కి ఉంజల్ సేవ నిర్వహిస్తున్న అర్చకులు

చోడవరం : పట్టణంలోని అతి పురాతనమైన శ్రీదేవి భూదేవి సమేత కేశవ స్వామి వారి 748 వ తిరు కళ్యాణోత్సవాలు కన్నుల పండువగా సాగుతున్నాయి. ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శనం రామకృష్ణ ఆచార్యులు, సుదర్శనం సీతా రామ చార్యుల ఆధ్వర్యంలో శనివారం మాఘ పౌర్ణమి రోజున స్వామివారికి విశేష పూజలు , హెూమాలు, పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేశవ స్వామి వారికి చక్రస్నానం కన్నుల పండువగా నిర్వహించారు. సాయంత్రం టీటీడీ దాససాహిత్య ప్రాజెక్టు విజయవాడ సుధా మయి కళాకారులచే పురందరదాసు సంకీర్తనలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అలమండ ఈశ్వరరావు, అడ్డూరు వైసిపి సీనియర్ నాయకులు శరగడం సిమ్మి నాయుడు దంపతులు, ఆదివిష్ణు, సురేష్ కుమార్, కృష్ణ శిరీష, భోగ వెల్లి శ్రీనివాస్ గుప్తా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రఘురాం కోలనీ రోడ్డు సమస్యని పరిష్కరిస్తా

## కార్పొరేట్ అభ్యర్ధి పలకా యశోధ



సంక్షేమ సంఘం ప్రతినిధులకు కు బాండ్ పేపర్ పై రాసినహామీ పత్రాన్ని రఘురాంకాలనీ సంఘ ప్రతినిధులకు అందజేశారు.

ఈ సందర్భముగా రవియశోద మాట్లాడుతూ ఎమ్మెల్యే అమర్నాథ్ చర్చించగా ఇరువైపులా డ్రైనేజ్. రోడ్డుకు ఇప్పటికే జీవీఎంసీ అధికారులు 50 లక్షల రూపాయలతో ప్రతిపాదన సిద్ధం చేశారని ఎన్నికల అనంతరం మొట్ట మొదటి అభివృద్ధి పనిగా రఘురాం కాలనీ రోడ్డు నిర్మిస్తా మని ఎమ్మెల్యే

అనకాపల్లి : 84 వ వార్డులో ఉన్న రఘురాం కాలనీలో రోడ్డు సమస్యను పరిష్కరిస్తానని, కార్పోరేటర్ అభ్యర్ది పలకా యశోధ అన్నారు. ప్రచారంలో భాగంగా రఘురాం లే అవుట్ సమస్యను తెలుసుకున్న 84 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి పలకా యశోద. రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం కార్యదర్శి పలకా రవి రోడ్డు సమస్యను శనివారం స్థానిక శాసనసభ్యులు గుడివాడ అమర్నాథ్ కు తెలియజేయగా. వారి అనుమతితో రఘురాం కాలనీ తమకు హామీ ఇచ్చారని పలకారవి యశోద. కాలనీ ప్రతినిధులకు తెలియజేశారు. తమను గెలిపిస్తే మొట్ట మొదటి అభివృద్ధి కార్యక్రమం రఘు రామ్ కాలం నుంచే ప్రారంభిస్తామని యశోద తెలియజేశారు. ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో రఘురాం ప్రతినిధులు. కాండ్రేగుల పరుశురాం. పీల్లా మోహన్. బోడ్డోడు సన్యాసిరావు. బుద్ధప్రకాష్. తదితరులు పాల్గొన్నారు.

# జీవిఎంసి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## మున్సిపల్ పరిపాలన ప్రిన్సిపల్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి

విశాఖపట్నం : గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేషన్ శాశ్వత,టెంపరరీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారానికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి అన్నారు జివిఎంసి స్టాఫ్ & వర్కర్స్ యూనియన్ సెక్రటరీ జనరల్ వి.వి. వామనరావు నేతృత్వంలో యూనియన్ ప్రతినిధుల బృందం శనివారం బీచ్ రోడ్ లోని నోవా టెల్ హెూటల్ లో ఆమెను కలసి వినతి పత్రం అందజేశారు. అనంతరం శ్రీలక్ష్మి మాట్లాడుతూ జీవిఎంసి స్టాఫ్ & వర్కర్స్ యూనియన్ తన దృష్టికి తీసుకొచ్చిన ప్రధాన సమస్యలైన 010 పద్దు అమలు వల్ల నెలకొన్న సమస్యలు, పరిపాలన సౌలభ్యం సమస్యలు,పెండింగ్ సమస్యలు పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని అన్నారు, 450 మంది మలేరియా ఔట్ సోర్సింగ్ సీజనల్ వర్కర్లు పెండింగ్ జీతాలు, కొనసాగింపు దస్త్రం పై అధికారులతో సంప్రదించి ఆదేశాలు జారీ చేస్తామన్నారు,జి.ఓ.నెంబర్ 212 వల్ల ఎన్నో ఏళ్లుగా రెగ్యులర్ కాకుండా మిగిలిపోయిన బదిలీ వర్కర్లు, ఎం.టి.ఎస్, సి.హెచ్.వీ ఉద్యోగులు,ఎన్ఎంఆర్,ఇతర తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులరైజ్ అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ఔట్ సోర్సింగ్ పి.హెచ్.కార్మికులకు ప్రతీ నెలా చెల్లిస్తున్న ఆరు వేల రూపాయల ఆక్యుపేషన్ అలవెన్స్ ను పబ్లిక్ హెల్త్ ఔట్ సోర్సింగ్ డ్రైవర్లకు చెల్లించాలన్న డిమాండ్లతో పాటు మరిన్ని డిమాండ్లను పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టనున్నట్లు వామనరావు కు హామీ ఇచ్చారు. ఆమెను కలసిన వారిలో యూనియన్ ప్రెసిడెంట్ పద్మనాభ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ లు గొండు సీతారాం, బొట్టా ఎర్రాజి, జి.వి.కుమార్, పోలారావు, ఎల్లారావు, బి.అప్పలరాజు, ఎల్లయ్య పాల్గొన్నారు.

# టీడీపీని గెలిపిస్తే అన్నా క్యాంటిన్ తెరిపిస్తా : మాజీ ఎమ్మెల్యే పీలా





అనకాపల్లి : జీవీఎంసీ ఎన్నికలలో టీడీపీని గెలిపిస్తే అన్నా క్యాంటిన్‌ను పునరుద్దరిస్తామని మాజీ శాసన సభ్యులు పీలా గోవిందసత్యనారాయణ అన్నారు. 82, 83 వార్డులలో ఆయన పర్యటించారు. 82 వ వార్డులో టీడీపీ అభ్యర్ది పోలవరపు వహా లక్ష్మమ్మకు, 83 వ వార్డు కార్పోరేటర్ అభ్యర్ది శంకర్ల పద్మలతలకు మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పీలా మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో టీడీపీ చేసిన అభివృద్ది చూసి, సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొద్దపు ప్రసాద్, పోలవరపు త్రినాధ్, ఆళ్ల రామచంద్రరావు పెట్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# తరగతులు పూర్తిస్థాయిలో నిర్వహించాలి

## విభాగాలను తనిఖీ చేసిన రెక్టార్ ఆచార్య కె.సమత



ఆంధ్రాయూనివర్శిటీ : తరగతుల నిర్వహణ పటిష్టంగా, పూర్తిస్థాయిలో జరగాలని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత అన్నారు. శనివారం ఉదయం ఏయూ ఆర్ట్స్ కళాశాల పరిధిలోని పలు విభాగాలను తనిఖీ చేశారు. బోధన, బోధనేతర సిబ్బంది హాజరు పట్టికలు, తరగతుల నిర్వహణ జరగుతున్న విధానాలను పరిశీలించారు. విద్యార్థులను నిత్యం తరగతులకు హాజరు కావాలని సూచించారు. తరగతుల నిర్వహణ పటిష్టంగా జరపాలని తెలిపారు. సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని, తప్పనిసరిగా కోవిడ్ నియమావళి అనుసరించాలని చెప్పారు.

# వ్యవసాయ పరిశోధన స్థానం ఆధ్వర్యంలో కిసాన్ మేళా



పెద్దాపురం : ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా పెద్దాపురంలోని వ్యవసాయ పరిశోధన స్థానం ఆధ్వర్యంలో శనివారం కిసాన్ మేళా నిర్వహించబడింది. ఈ కిసాన్ మేళా కార్యక్రమంలో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యులు పి. దేవుళ్ల ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పి. దేవుళ్ల మాట్లాడుతూ రైతులు సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన పెంచుకుని ఆరోగ్యకరమైన ఆహారాన్ని సమాజానికి అందించాలని పేర్కొన్నారు. చిరుధాన్యాల పంటలపై కూడా రైతులు దృష్టి సారించాలని పేర్కొన్నారు. తదుపరి పరిశోధన సంచాలకులు డా. ఎస్. త్రిమూర్తులు గారు ప్రసంగిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు ఉపయోగపడే విధంగా వివిధ వ్యవసాయ పంటలపై విస్తృతంగా పరిశోధనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కూలీల ఖర్చులను అధిగమించడానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నాణ్యమైన విత్తనాలతోపాటు నూతన పరికరాలు, పనిముట్లు కూడా రాబోయే కాలంలో రైతులకు అందుబాటులో వస్తాయని ప్రసంగించారు. కిసాన్ మేళా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డా.పి.రాంబాబు గారు మాట్లాడుతూ ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు ముఖ్యంగా కృషి విజ్ఞాన కేంద్రాలు మరియు ఏరువాక కేంద్రాలు డా.వై.యస్. ఆర్. రైతు భరోసా కేంద్రాలతో సమన్వయమై గ్రామీణ వ్యవసాయ సహాయకులకు వివిధ పంటలలో యాజమాన్య పద్ధతుల గురించి శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పరిశోధనా సహసంచాలకులు, గోదావరి జోన్, డా.జి. జోగినాయుడు గారు సభను ఉద్దేశించి మాట్లాడుతూ వివిధ పంటలలో సాంకేతికతను, మేలైన వంగడాలు, సమగ్ర యాజమాన్య పద్ధతులను రైతులకు అందుబాటులో ఉంచడమే వ్యవసాయ విశ్వవిద్యాలయ యొక్క ముఖ్య ఉద్దేశం. వ్యవసాయ పరిశోధనా స్థానం అధిపతి డా. టి. అనూరాధ వ్యవసాయ పరిశోధనా స్థానం యొక్క పరిశోధన ప్రగతిని ప్రస్థావించారు. తదుపరి మాట్లాడుతూ మొక్కజొన్న సంబంధించి పరిశోధనలు జరుగుతున్నాయని రానున్న కాలంలో ప్రైవేట్ సంకర రకాల కన్నా అధిక దిగుబడులను ఇచ్చు సంకర రకాలు వ్యవసాయ పరిశోధనా స్థానం, పెద్దాపురం నుండి రైతులకు అందుబాటులో రానున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముందు రైతులకు అవగాహన కల్పించడం కోసం వివిధ శాఖలు ఏర్పాటుచేసిన స్టాల్ లను ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు పి. దేవుళ్ళు ప్రారంభించారు అనంతరం స్టాల్ లను సందర్శించారు. అలాగే శాస్త్రవేత్తలు రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులతో వ్యవసాయానికి సంబంధించిన క్విజ్ ప్రోగ్రాం ని నిర్వహించారు. వచ్చిన రైతులందరికీ వ్యవసాయ సమాచారం కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయ వ్యవసాయ సంచాలకులు మాధవరావు, ఉధ్యాన సంచాలకులు డా.రామ్మోహన రావు, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వై.జ్యోతిర్మై గారు, రైతు శిక్షణా కేంద్రం వ్యవసాయ సంచాలకులు పి.నాగాచారి, పరిశోధనా మరియు విస్తరణ సలహా మండలి సభ్యులు, వివిధ పంటలకు సంబంధించిన ప్రధాన శాస్త్రవేతలు, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, మరుటేరు, వ్యవసాయ పరిశోధనా స్థానం మరియు ఏరువాక కేంద్రం, పెద్దాపురం శాస్త్రవేత్తలు, విధ్యార్థిని విధ్యార్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా చక్రరావు మాష్టారు
# పదవీ విరమణ వేడుకలు



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ స్వామివారి సంస్కృతోన్నత పాఠశాల నందు వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేసిన మొగలు.చక్రరావు శనివారం పదవి విరమణ చేసిన సందర్భంగా తోటి సిబ్బంది తో పాటు పూర్వం ఆయన వద్ద చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆయనను ఘనంగా దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ చక్రరావు మాష్టారు చిన్నప్పుడు ఎంతో క్రమ శిక్షణ తో కూడిన విజ్ఞానము ను అందించడమే కాకుండా శరీరానికి కావలసిన వ్యాయామాలు కూడా ఎంతో ఓర్పుతో నేర్పించేవారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి బుచ్చిబాబు, బలువు బాబు, పోల్నాటి.గంగాధర్,బండారు.వెంకట నరసింహ వెంకయ్య దొర,రవి, వీరబాబు, చిట్రా.అనంత లక్ష్మి,రాణి తదితరులు పాల్గొన్నారు.

### జివియంసి 1వ మూడవ వార్డు
# వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థుల ఇంటింటా ప్రచారం

భీమునిపట్నం: జీవీఎంసీ భీమిలి జోన్ 1.వ వార్డు వైసీపీ.కార్పొరేటర్ అభ్యర్థి అక్కరమాని పద్మావతి రాము నాయుడు దుంప సాయి రెడ్డి ఆధ్వర్యంలో ఇంటిటా ప్రచారం నిర్వహించారు. జ్యుట్ మిల్ క్వాటర్స్ మొదలు పెట్టి సప్తగిరి ధియేటర్ వెనుక సందు చిట్టివలస ,కొత్తపేట, తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు అలాగే జగన్న న అమలు చేసిన పథకాలను వివరించి ముత్తం శెట్టి శ్రీనివాసరావు చేసిన అభివృద్ధి పనులు గురించి కూడా ఇంటి ఇంటి కి వివరిస్తూ ఓటు వేసి వైసీపీ గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గుపల్లి ప్రసాద్,ప్రధాన కార్యదర్శి జీరు వెంకటరెడ్డి,మాజీ కౌన్సిలర్లు ఉప్పాడ నాగేశ్వరరావు, కొప్పల రమేష్, జీరు సుజాత,పందిరి విజయ్,అక్కరమాని చినబాబు, తదితరులు పాల్గొన్నారు. అలాగే మూడో వార్డు వైసిపి కార్పొరేటర్ అభ్యర్థి మైలపల్లి భారతి షణ్ముఖ రావు బోయి వీధి లో ఇంటింటి ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి వై స్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు మరియు సంక్షేమ పథకాలు,. అదే విధంగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ స్థానిక నాయకులు కదిరి ఎల్లాజీ, కాసరపు. ఎల్లాజీ, జగ్గారావు, కార్యకర్తలు, మహిళలు, యువతీ యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# చోడవరంలో వైసీపీ సర్పంచులు, ఎంపీటీసీ అభ్యర్థుల ఆత్మీయ సమావేశం

**- సమిష్టిగా ఉండి ఎంపీటీసీలు, జెడ్పిటిసి లను గెలిపించుకుందాం : - ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ**



- సమావేశానికి హాజరైన వైసీపీ నాయకులు, సర్పంచులు, వార్డు మెంబర్లు తదితరులు



- సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

చోడవరం : పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో వైసిపి మద్దతు తో విజయం సాధించిన సర్పంచులు, వార్డు మెంబర్లు, ఎంపిటిసి, జెడ్ పి టి సి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న నాయకులు, కార్యకర్తలతో స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ శనివారం సాయంత్రం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను తీసుకున్న అనంతరం ఎమ్మెల్యే ధర్మశ్రీ మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేని విధంగా చోడవరం నియోజకవర్గంలో సుమారు 100 వరకూ మద్దతుదారులను గెలిపించుకో గా, ఒక చోడవరం మండలంలోని 28 పంచాయతీలను సాధించామన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే ఎంపీటీసీ ఎన్నికలలో 24 కు 24 గెలుచుకొని, జడ్పిటిసి స్థానాన్ని గెలుచుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రజలు మన మీద నమ్మకంతో సర్పంచ్ గా బాధ్యత అప్పగించారని, దానిని ఒమ్ము చేయకుండా ప్రజాభిమానం పొందేలా వ్యవహరించాలని సూచించారు. నియోజకవర్గంలోని నాలుగు ఎంపీపీలు, జడ్పీటీసీలు కైవసం చేసుకొని వైసీపీకి కంచుకోటగా చోడవరం ను నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లా నర్సింగరావు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడువాక సత్యారావు, వైసిపి నాయకులు శరగడం సిమ్మి నాయుడు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు బొడ్డేడ సూర్యనారాయణ , శ్రీకాంత్, పుల్లేటి వెంకటరావు, ఓరుగంటి నెహ్రూ, చందు రాంబాబు, విశాఖ డైరీ డైరెక్టర్ దాడి గంగ రాజు, మల్ల శ్రీనివాసరావు సేనాపతి సత్యారావు పతివాడ అప్పారావు, వే చ లపు ప్రకాష్, శరగడం నాగేశ్వరరావు, బుద్ధ గంగరాజు, జుత్తాడ సోమేశ్వరరావు వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# భార్యపై అనుమానంతోనే హత్య



కొయ్యూరు : కొయ్యూరు మండలంలో ఈ నెల 25న జరిగిన హత్య కేసులో నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు కొయ్యూరు సీఐ వెంకటరమణ, మంప ఎస్సై సన్నిబాబు తెలిపారు. మండలంలోని రేవళ్ళు పంచాయతీ ఆర్.కంఠారం గ్రామానికి చెందిన కాదల అచ్చిరాజు అనే వ్యక్తి తన భార్యతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడనే అనుమానంతో భర్త కాదల లోవరాజు అచ్చిరాజును హత మార్చా డన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి 24 గంటల వ్యవధిలోనే నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించటం జరిగిందని తెలిపారు.

# కుంభమేళాలో విశాఖ శారదాపీఠం సేవలు

- హరిద్వార్ లో మహా అన్నప్రసాద వితరణ
- ఏప్రిల్ 27 వరకు కొనసాగనున్న సేవలు
- గంగానదిలో స్వామీజీ పుణ్యస్నానం
- పీఠం తరపున గంగానదికి పట్టువస్త్రాలు





హరిద్వార్ : విశాఖ శ్రీ శారదాపీఠం బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. భారతదేశంలో అద్భుత దృశ్యకావ్యంగా భావించే కుంభమేళాలో సేవా కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ మేరకు హరిద్వార్ వేదికగా శనివారం నుంచి మహా అన్నప్రసాద వితరణ ప్రారంభమైంది. హరిద్వార్ లో శాంతిపుంజ్ ఎదురుగావున్న కాశీ అన్నపూర్ణ సత్రంలో ఈ సేవలు అందుబాటులో ఉంటాయి. ఏప్రిల్ 27వ తేదీ వరకు హరిద్వార్ లో కుంభ మేళా జరుగుతుంది. అప్పటివరకు మహా అన్నప్రసాద వితరణ కొనసాగుతుంది. కుంభమేళా కోసం హరిద్వార్ కు తరలివచ్చే సాధుసంతులు, స్వాములు, అఖాడా నిర్వాహకులకు విశాఖ శ్రీ శారదాపీఠం సేవలందిస్తుంది. ఉదయం పూట ఫలహారాన్ని, మధ్యాహ్నం, రాత్రి సమయాల్లో భోజన వసతిని కల్పిస్తుంది. పీఠం ఉత్తర పీఠాధిపతులు స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి హరిద్వార్ లోనే మకాంచేసి ఈ సేవా కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు. భారతావనిలోనే అత్యంత పవిత్రంగా భావించే కుంభమేళాలో భక్తులు, సాధుసంతులకు సేవలందించాలని విశాఖ శ్రీ శారదాపీఠం సంకల్పించిందని ఉత్తర పీఠాధిపతులు స్వాత్మానందేంద్ర స్వామి తెలిపారు. గురుదేవులు స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టామని వివరించారు. అనేక కారణాలతో ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఏప్రిల్ 1వ తేదీ నుంచి కుంభమేళాను చేపడుతోందని, కానీ... కుంభమేళా కాలం ప్రస్తుతం నడుస్తోందన్నారు. ఈ కారణంగానే హరిద్వార్ వచ్చే దక్షిణాది రాష్ట్రాల భక్తులు ఇబ్బందులు పడకుండా మహా అన్నప్రసాద వితరణను చేపట్టామన్నారు. దీనికి కాశీ అన్నపూర్ణ వాసవి ఆర్యవైశ్య వృద్ధాశ్రమం, వాసవీ సత్ర సముదాయం, కాశీఅన్నపూర్ణ నిత్యాన్న సత్రం సంస్థలు సహకరిస్తున్నాయని వివరించారు. కుంభమేళా పుణ్యస్నానం ఆచరించేందుకు హరిద్వార్ వచ్చే భక్తులంతా ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ధర్మ శంఖారావం పేరుతో విశాఖ శ్రీ శారదాపీఠం చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్వాత్మానందేంద్ర స్వామి కోరారు. సూర్యుడు మేషరాశిలోకి, బృహస్పతి కుంభరాశిలోకి ప్రవేశించిన కాలంలో 12 ఏళ్ళకు ఒకసారి కుంభమేళా నిర్వహిస్తారని చెప్పారు. హరిద్వార్ లో గంగా నదీ తీరం ఎంతో పవిత్రమైందని, పురాణాల్లో ముక్తిక్షేత్రంగా దీనికి పేరుందని వివరించారు. కుంభమేళా సమయంలో ఇక్కడ స్నానం ఆచరిస్తే పుణ్యఫలం సిద్ధిస్తుందన్నారు.



**స్వామీజీ కుంభమేళా స్నానం**

మాఘ పౌర్ణమి సందర్భంగా శనివారం వేకువజామున విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తర పీఠాధిపతులు స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి హరిద్వార్ లో కుంభమేళా పుణ్యస్నానం ఆచరించారు. ఈసందర్భంగా గంగా నదీమతల్లికి ప్రత్యేక పూజలు చేశారు. పంచామృతాలు, పసుపు కుంకుమలను గంగాజలాలకు సమర్పించారు. విశాఖ శ్రీ శారదాపీఠం తరపున గంగమ్మ తల్లికి పట్టువస్త్రాలు సమర్పించారు.



# మోడల్ స్ట్రీట్స్ గా కొండవాలు ప్రాంతాలు

- మురికివాడ ప్రాంతాల అభివృద్ధి వైకాపా తోనే సాధ్యం
- జగనన్న సంక్షేమ పథకాలే వైకాపా అభ్యర్థుల గెలుపునకు చిహ్నాలు
- 47వ వార్డులో వైకాపా గెలుపునకుచొక్కాకుల ప్రచారం



రాంజీ ఎస్టేట్ (విశాఖ ఉత్తరం): గ్రేటర్ విశాఖ ఉత్తర నియోజకవర్గం లోని 47 వ వార్డు కొండవాలు ప్రాంతలు మోడల్ స్ట్రీట్స్ గా తీర్చిదిద్దేందుకు వైకాపా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని వైకాపా రాష్ట్ర కార్యదర్శి, 47, 49,50 వార్డుల గ్రేటర్ ఎన్నికల ఇన్చార్జి చొక్కాకుల వెంకట్రావు తెలియజేశారు. శనివారం 47 వ వార్డు లోని కొండవాలు ప్రాంతాలైన పెద్ద కొత్తూరు, అరుంధతి నగర్, జగజ్జీవన్ నగర్, సురేష్ రాంనగర్ తదితర ప్రాంతాలలో వార్డు వైకాపా కార్పొరేటర్ అభ్యర్థి కంటి పాము కామేశ్వరి(కోరిబిల్లి విజయ్) ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చొక్కాకుల వెంకట్రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి విశాఖపట్నం అంటే ప్రత్యేకమైన అభిమానమని ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలియ జేశారు. మార్చి పదో తేదీన జరగబోవు గ్రేటర్ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించి సీఎం జగన్ కు కృతజ్ఞతలు తెలియజేయలని చొక్కాకుల పిలుపునిచ్చారు. 47 వ వార్డులో ఉన్నటువంటి ప్రాంతాలన్నీ కొండవాలు ప్రాంతాలు, మురికి వాడ లేనని ఈ ప్రాంతాల అభివృద్ధి వైకాపా తోనే సాధ్యమవుతుందని చొక్కా కుల ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల వారికి జగనన్న నవరత్నాల సంక్షేమ పథకాలతో ప్రతి కుటుం బానికి లబ్ధి చేకూరు తుం దని అటువంటి గొప్ప నాయకుని సారధ్యంలో గ్రేటర్ విశాఖ ను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజలంతా వైకాపా అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

అనంతరం ఇంటికి వెళ్లి వైకాపా కరపత్రాలను పంపిణీ చేస్తూ గ్రేటర్ ఎన్నికల్లో వైకాపా బలపరిచిన కంటి పాము కామేశ్వరి అభ్యర్థిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంఘం డైరెక్టర్ రవి కుమార్, లీగల్ సెల్ కార్యదర్శి కరణం కృష్ణ, చొక్కాకుల రామకృష్ణ, వసంతల అప్పారావు, జగజ్జీవన్ రావు, యం వి రాఘవులు , చింతాడ నాగరాజు, కృప, నాగేశ్వరరావు, సుకుమార్, శంకర్,ముక్క రమణ, మరియు అధిక సంఖ్యలో మహిళలు వైకాపా పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# గత ప్రభుత్వం నిర్లక్ష్యం తోనే నగరంలో అభివృద్ధి కుంటుపడింది

- ముస్లిం ఈద్-గా స్థలం, మదర్శ స్థల సమస్యను పరష్కరిస్తాం
- మురికి వాడల్లో మౌలిక సదుపాయాలకు చర్యలు చేపడతాం
- వార్డు లో రజకుల ధోభీ ఖానా కి నిరంతరం నీరు అందించే దిశగా చర్యలు
- ఉత్తర నియోజక వర్గం వార్డుల పర్యటనలో రాజ్యసభ సభ్యుడు విజయ్ సాయిరెడ్డి



కంచరపాలేం: గత ప్రభుత్వం నిర్లక్ష్యం తోనే నగరంలో అబివృద్ధి కుంటుపడిందని రాజ్య సభ సభ్యుడు విజయ్ సాయి రెడ్డి ఆరోపించారు. ఈమేరకు ఉత్తర నియోజక వర్గం జీవీఎంసీ 53 వ వార్డు పరిధి మర్రిపాలెం పరిశర ప్రాంతల్లో శనివారం ఉదయం ఆయన పర్యటించారు. ఈసందర్భంగా వైసీపీ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త కెకె.రాజు నేతృత్వంలో వార్డు కార్పోరేటర్ అభ్యర్థి బర్కత్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ లో పాల్గున్న ఆయన ఈసందర్భంగా మాట్లడుతూ ప్రస్తుతం తాను పర్యటించిన మురికి వాడల్లో అనేక సమస్యలను గుర్తించడం జరిగిందని త్వరలోనే సమస్యల పరిష్కారా ధిశగా కృషి చేస్తామన్నారు .

వార్డులు త్వరగా అబివృద్ధి చెందాలంటే వార్డుకి సమర్థవంతమైన నాయకుల అవసరం ఎంతైన ఉందన్న ఆయన రానున్న జీవీఎంసీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

స్థానికి సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించిన ఆయన ఎక్కువగా గ్రామాల్లో ఉన్న ప్రధాన గెడ్డలు ఆక్రమణలకు గురికావడంతో పెద్ద ఎత్తున వర్షాలు కురిసే సమయంలో మురికి నీరు ఇళ్లకోకి చేరుకుంటున్నాయని తన దృష్టి కి వచ్చిందని ఆక్రమణలను పరిశీలించి గెడ్డలో ఎప్పటికప్పుడు పూడికలు తీసేవిధంగా చర్యలు చేపడతామన్నారు.

వార్డు పరిధిలో ఉన్న ముస్లిం ఈద్ -గా స్థలం , మదర్శ స్థల సమస్యను వార్డు అభ్యర్థి బర్కత్ అలీ ఆయన దృష్టికి తీసుకొనివెళ్ళారు. స్పందించిన ఆయన దివంగత మాజీ ముక్యమంత్రి స్వర్గయ్య రాజశేఖర్ రెడ్డి గతం లోనే హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేసిన ఆయన ముస్లిం మైనారిటీ సంక్షేమానికి వైసీపీ ఎప్పుడు ముందుంటుందని రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన హామీని ఆయన తనయుడు ముక్యమంత్రి వైఎస్ .జగన్ ముస్లిం ఈద్ -గా స్థలం కేటాయించడం జరుగుతుందని హామీ ఇచ్చారు .

అదే విదంగా వార్డు పరిధిలో కొన్ని ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురైనట్లు తన దృష్టికి వచ్చిందని సదరు స్థలాలలో అక్రమణలు తొలగించి గ్రామ అవసరాల నిమిత్తం సామాజిక భవనాలు నిర్మిస్తామని అన్నారు .

అలాగే మురికి వాడల్లో గెడ్డల అధునీకరణ , రజకుల దోబిఖానా కు నిరంతరం మంచినీటి సధు పాయం కల్పిస్తామని స్పష్టం చేసారు.

కార్యక్రమంలో బాగంగా వార్డు అభ్యర్థి బర్కత్ అలీ భారీ గజమాల తో విజయ్ సాయి రెడ్డి ని సత్కరించారు . ఆయన వెంట రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ , విశాఖ ఎంపి .ఎం .వి.వి.సత్యనారయణ , తదితరులు వున్నారుం.

కార్యక్రమంలో వార్డు అద్యక్షుడు గజ్జు వెంకటరెడ్డి, నెట్టిమి బాస్కర్ , సదరం జ్ఞానేష్ , మైనారిటీ నాయకులు నాజిమ్ అబ్బాస్, షేక్ .బాబ్జి , మారే ఝున్సీ తదితరులు పాల్గున్నారు.

# ప్రజాసేవకై ప్రియాంక ఆరాటం

- ప్రజా సేవకై తండ్రి బాటలో కుమార్తె
- స్థానిక నాయకులతో కలిసి ప్రచారం
- 6 వ వార్డులో గెలుపు తథ్యం
- అభివృద్ధి చేసి చూపిస్తా
- ప్రియాంక రాకతో వైసీపీ శ్రేణుల్లో ఉత్సహం
- సమాలోచనలో టీడీపీ, జనసేన
- దూసుకుపోతున్న డాక్టర్ ప్రియాంక



మధురవాడ : జీవీఎంసీ స్థానిక ఎన్నికల వేళా ప్రధాన పార్టీలు తమ అధిపత్యానికి కసరత్తులు ప్రారంభించాయి. పర్యాటక శాఖ మంత్రి అవంతి కుమార్తె డాక్టర్ ప్రియాంక రాకతో మధురవాడ రాజకీయం ఊపందుకొంది. రాజకీయాల్లో అపార అనుభవం వున్నా కుటుంబం నుంచి జీవీఎంసీ 6 వ వార్డ్ వైసీపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న ప్రియాంక ప్రచారం మొదలుపెట్టడంతో వైసీపీలో కొత్త ఉత్సాహం ఉరకలేస్తుంది, ప్రజా సేవకై తండ్రి బాటలో నడుస్తూ రాజకీయాలకు అతీతంగా



ప్రజా సమస్యల పరిష్కరనికే ప్రాధాన్యత ఇస్తారని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. 9 ఏళ్ళ తరువాత జరుగుతున్న గ్రేటర్ ఎన్నికల్లో 30 వేలకు పైగా ఓటర్లు వున్నా 6 వ వార్డ్ కీలకం కానుంది మొన్నటివరకు స్థానిక నాయకులూ సాదా సీదాగా జరిగిన ప్రచారం ఇప్పుడు స్పీడ్ అందుకుంది, దీనితో ఒక్కసారిగా టీడీపీ, జనసేన అభ్యర్థులు సమాలోచనలో పడ్డారు. ప్రియాంక రాకతో మధురవాడలో వైఎస్సార్‌సీపీకి మరింత బలం చేకూరినట్టయింది.

టీడీపీ, జనసేనకు చెందిన వారేకాకుండా,తటస్థులు కూడా వైఎస్సార్‌సీపీలోకి భారీగా వలసలు జోరు పెరిగింది. దీంతో అభ్యర్థుల మదిలో కలవరం మొదలై వార్డులో ప్రియాంకను ఢీ కొట్టే విధంగా రాజకీయ సమీకరణాలు చేస్తున్నారు. స్థానికంగా కాపుల ఓట్లు కూడా ప్రియాంక కి పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వీరితో పాటు ఇతర కులాల ఓట్లు కూడా ఎక్కవ శాతం పడే అవకాశాలు ఉన్నాయి వారిని కూడా మచ్చిక చేసుకోవడమేకాకా అన్ని కులాలను, వర్గాలను కలుపుకుంటూ గెలుపు కోసం తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు. ఏదిఏమైనప్పటికీ 6 వ వార్డులో వైఎస్సార్‌సీపీ గెలుపు కాయమేనని ఇతర పార్టీ నాయకులే స్వయంగా అంగీకరిస్తున్నారు. వార్డులో ప్రియాంక గెలుపు ఖాయమని వైకాపా పార్టీ శ్రేణుల్లో ఉత్సహం కనిపిస్తుంది.

ఇలా చూస్తుంటే ప్రియాంక మధురవాడ రాజకీయాన్ని రసవత్తరంగా మార్చారని టీడీపీ నాయకులే గుసగుసలాడుతున్నారు..



# అనిల్ రాజు కు అడుగడుగునా జన నీరాజనం

- 14 వ వార్డులో ఏకపక్షంగా వైసీపీ గెలుపు ఖాయం
- రెట్టింపు ఉత్సాహంతో వైకాపా శ్రేణులు ఎన్నికల ప్రచారం



సీతమ్మధార : గ్రేటర్ ఎన్నికల్లో భాగంగా 14 వ వార్డులో వైకాపా అభ్యర్థి కటారి అనిల్ కుమార్ రాజు కు ప్రజలు నీరాజనాలు పడుతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నరసింహ నగర్ గణేష్ నగర్ తదితర ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో సీలింగ్ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అభ్యర్థి అనిల్ కుమార్ రాజు మాట్లాడుతూ 14వ వార్డు లో ప్రచార యాత్రను నిర్వహిస్తుంటే ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని, ముఖ్యంగా ఆడపడుచులు హారతులు ఇస్తూ ఆశీర్వదిస్తారని అనిల్ కుమార్ రాజు ఆనందం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ కాలంలో ఈ ప్రాంతం అభివృద్ధి కి నోచుకోలేదని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయని ప్రజలు జగన్ ప్రభుత్వాన్ని కొనియాడుతూ ఉంటే ఎంతో ఆనందంగా ఉంటుందని అనిల్ కుమార్ రాజు పేర్కొన్నారు. ప్రజలంతా తమను ఆశీర్వదించి గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని అనిల్ కుమార్ రాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు, పలు అనుబంధ సంఘాల నాయకులు వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com